TIMES OF VARTHA (30-03-24)F_times of varha main (13-2).qxd 3/30/2024 6:17 AM Page 1



# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 30 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 265 | పేజీలు 07 | వెల : 6/-


## మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు రిమాండ్



- ఫోన్ ట్యాపింగ్ కేసులో కస్టడీలోకి అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న
- విచారిస్తున్న స్పెషల్ టీం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో సంచలనం రేపిన విపక్ష ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ కేసులో నగర మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకి 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ.. నాంపల్లి 14వ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో రాధాకిషన్ రావును పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. అంతకుముందు గురువారం ఆయనను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన దర్యాప్తు అధికారులు ఫోన్ ట్యాపింగ్ అంశంపై సుదీర్ఘంగా విచారిం చారు. ముఖ్యంగా నగరం లో కొందరి ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్‌తో పాటు మరికొంద రు హవాలా వ్యాపారులను బెదిరించి వారి నుంచి డబ్బులు దండుకున్నారన్న అంశాలపై అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. అనంతరం డీఎస్పీ ప్రణీత్‌రావుతో కలిసి ప్రతిపక్షానికి చెందిన ఎంతోమంది నాయకుల ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారనే విషయంపై కూడా ఆరా తీసినట్టు తెలిసింది. అదే సమయంలో కోర్టు ఇచ్చిన అనుమతి మేరకు శుక్రవారం అదుపులోకి తీసుకున్న అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలతో కలిపి రాధాకిషన్‌రావుని అధికారులు విచారించిన ట్టు తెలిసింది. ప్రధానంగా ఎవరి ఆదేశాల మేరకు ఈ ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడ్డారని రాధాకిషన్‌రావుని పలుమార్లు దర్యాప్తు అధికారులు నిలదీసినట్టు సమాచారం. అయితే ఈ ముగ్గురు కూడా తాము తమ పైఅధికారి(ఎస్ఐబీ మాజీ ఛీఫ్ ప్రభాకర్‌రావు) ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడినట్టు సమాధానం ఇచ్చారని తెలిసింది. మరోవైపు కొందరి అప్పటి పొలిటికల్ బాసులు ఇచ్చిన ఆదేశాల ను కూడా అమలు చేశారా అనే ప్రశ్నకు వీరు సమాధానాలు దాటవేసినట్టు తెలిసిం ది. నగర టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఉన్నప్పుడు తన కింద ప్రత్యేకంగా ఒక టీంను ఏర్పాటు చేసుకొని దాని ద్వారా కొందరి వ్యాపారస్తులు,

మిగతా 7లో..

## భానుడి ప్రతాపం...

## ఉలుకు పలుకు లేని పార్లమెంట్ అభ్యర్థుల ప్రచారం..

- కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు సూర్యపేట జిల్లా ప్రాంత వాసులే
- బిఆర్ఎస్ అభ్యర్థి ఇబ్రహీంపట్నం శేరిగూడ వాసిప
- త్రిముఖ పోటీదారులందరూ భువనగిరికి దూరపు చుట్టాలే?
- భువనగిరి సీనియర్ కాంగ్రెస్ నాయకులకు రాజకీయ వాస్తు దోషం?
- పదవులకు ఆమెడ దూరం.. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా మోయడం పరిపాటే?






కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం యాదవ్



సిపిఐ ఎం పార్టీ అభ్యర్థి మహమ్మద్ జాంగిర్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

జరగబోవు భువనగిరి పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ రాజకీయ పార్టీలు తమ తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. సిపిఐ ఎం పార్టీ కూడా తమ అభ్యర్థిని ప్రకటించి గ్రామాలలో పరిమితి సంఖ్యలో వారికున్న కేడర్ తో ప్రచారానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అడవిలో చెట్లు ఎండిపోతే కోతులు పచ్చని పళ్ళు ఉన్న చెట్లను ఆశ్రయిస్తుంటాయి అన్న నానుడి అనుసరిస్తూ వివిధ అధికార పదవులను అనుభవించిన రాజకీయ పార్టీల బడా నాయకులు వారి ప్రస్తుత అవసరాల మేరకు పార్టీలు మారటం పరిపాటిగా మారిన విషయం తెలిసిందే. క్షణం అధికార దర్పం లేకపోతే ప్రపంచంలో ఏమి లేనట్లు భావిస్తున్న నేతలు తమ షర్టు గుండీలు విప్పి మరో షర్టు వేసుకున్నంత సులువుగా ఒక పార్టీ నుండి మరో అధికార పార్టీలోకి మారటం పరిపాటిగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ తరుణాన భువనగిరి పార్లమెంట్ బరిలో ఉన్న అభ్యర్థులు రోజు రోజుకు పెరిగిపోతున్న ఎండలను చూసి ప్రత్యక్షంగా ప్రజా క్షేత్రంలో దిగి ప్రచారానికి శ్రీకారం చుట్టేందుకు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పరామర్శించేందుకు ఈ ప్రాంతానికి చెందిన చోటామోటా నాయకులు అతనినివాసానికి వెళ్లి విషయాలు వాళ్ళు కప్పి పరిచయం చేసుకుంటున్నారని విషయం తెలిసిందే. భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన వెనుక సుధీర్ఘ చర్చలు, సర్వేలు అధిష్టానం నిర్వహించుకున్నప్పటికీ ప్రధాన పోటీ కోమటిరెడ్డి బ్రదర్స్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి మధ్య చోటు చేసుకున్న సంఘటనలలో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదిపి వారి అంచనాలకు అతీతంగా భువనగిరి పార్లమెంట్ పరిధి లోని 7 నియోజకవర్గాలలోని ఆరుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలో 4గురు ఎమ్మెల్యేల నుంది శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి పేరును సమర్థిస్తూ తీసుకున్న కాన్స్ కాన్సెంట్ లెటర్లను కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ముందు ఉంచడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భార్య లక్ష్మికి సమర్థిస్తూ ఏ ఒక్క ఎమ్మెల్యే లెటర్ ఇవ్వక పోవడంతో ఎట్టకేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తాను అనుకున్న శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి కు పార్టీ టికెట్ ఇపించి తన ఆధిపత్యాన్ని మరో మారు చాటుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదేవిధంగా నల్లగొండ పార్లమెంట్ పరిధిలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్ తో పాటు కుందూరు జానారెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి, ఆర్ దామోదర్ రెడ్డిలతోపాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను అనుకున్న అభ్యర్థికి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి టికెట్ ఇప్పించి పార్టీ లో తనకున్న సత్తా చాటారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి అరుణ వాసుదేవ రెడ్డి కుమారుడు. ఇంటర్ విద్యభ్యాసం అనంతరం హొటల్ మేనేజ్మెంట్ లో డిప్లమా చేసే తరుణాన ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర వహించేవారు. 2005-06, సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, పనిచేస్తున్న తరుణాన 2007-08 లో రాహుల్ గాంధీ టీం డిస్కవరీ ఇండియా టాస్క్ ఫోర్స్ సభ్యుడిగా, ఆమ్ ఆధునిక సిపాయి నేషనల్ కోఆర్డినేటర్ గా, 2008-09, 2009-11 వరకు జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శిగా, 2017 టు 2021 వరకు టిపిసిసి అధికార ప్రతినిధిగా, టిపిసిసి ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో భువనగిరి పార్లమెంట్ సీటు ఆయనకు వరించింది. టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం శేరిగూడ గ్రామానికి చెందిన క్యామ మల్లేష్ యాదవ్ విద్యార్థి దశ నుండే ఎన్ఎస్‌విఐ యువజన కాంగ్రెస్లో చురుకైన పాత్ర వహించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 2014 జరిగిన ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం 2018లో టిఆర్ఎస్ పార్టీలో చేరి క్రియాశీల రాజకీయాలలో పాల్గొన్నారు. ఈ తరుణంలో ఆ పార్టీ అధినేత భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ప్రకటించడం తెలిసింది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సెగ్మెంట్లో ప్రతి నియోజకవర్గంలో గొల్ల కురుమ సామాజిక వర్గానికి చెందిన 2 లక్షల పై చిలుకు ఓట్లు కలిగి ఉంటాఈ.బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, మార్చ్ 1959లో సూర్యాపేట ప్రాంతంలో జన్మించారు. ఇంటర్మీడియట్ వరకు సూర్యాపేటలో విద్యాభ్యాసం

మిగతా 7లో..

## ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదా..?



- కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు
- జైల్లో చిప్పకూడు తినాల్సి వస్తుంది
- భారీ మెజార్టీతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గెలవబోతున్నాం : సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేసి, భార్యాభర్తలు ఏం మాట్లాడుకున్నారో కూడా విన్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ట్యాపింగ్ చేసి వింటే ఏమవుతుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతున్నారనీ, అలా చేసిన వారు జైల్లో చిప్పకూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి తగిన ఫలితం ఉంటుందని హెచ్చరించారు. ట్యాపింగ్‌పై విచారణ జరుగుతుందనీ, తప్పకుండా చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండి కూడా ఆనాడే తాము అధికారులకు చెప్పినా వినలేదన్నారు. ఇవాళ జైలుకు వెళ్తే.. అటు వైపు బీఆర్ఎస్ నేతలెవరూ చూడటం లేదన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డితో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సీఎం విలేకర్లతో మాట్లాడారు. తనకు ఓటు విలువ తెలుసునన్నారు. అందుకే ఢిల్లీ నుంచి వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినట్టు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి వంశీచంద్‌రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మిగతా 7లో..

## కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వం

- పట్నం దంపతులు, రంజిత్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారు
- కేకే, కడియం పెద్దవారు.. విమర్శలు వారి విజ్ఞతకే వదిలేద్దాం
- పార్టీ వీడే వారి విషయంలో కాలమే సమాధానం చెబుతుంది



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదు. కానీ అధికారం పోగానే స్వార్థం కోసం కొందరు నేతలు పార్టీలు మారుతున్నారు. రేపు మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్నం మహేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి వంటి వారు వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానిచ్చేది లేదు. పదేళ్లు అధికారం అనుభవించిన నాయకులు పార్టీ నుంచి బయటకు వెళ్లే ముందు రెండు రాళ్లు వేసి వెళతారు. కేకే, కడియం శ్రీహరి వయస్సురీత్యా పెద్దవారు.. వారినేమీ అనలేం..విజ్ఞతకే వదిలేద్దాం..కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో శుక్రవారం చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ కీలక నేతలతో జరిగిన భేటీలో కేటీఆర్ ప్రసంగించారు. 'రంజిత్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు పార్టీలో నీడలా ఉంటూనే వెన్నుపోటు పొడిచారు. ఆస్కార్ అవార్డుకు మించి నటిస్తే పిచ్చోళ్లలా నమ్మాం. బయటివాడు మోసం చేస్తే బాధ అనిపించదు. కానీ నీడలా తిరిగి, కష్ట కాలంలో వెంట ఉండకుండా కేసీఆర్ కూతురు అరెస్టు అవుతున్న సమయంలో నవ్వుకుంటూ వెళ్లి రంజిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంపై బదలా తీర్చుకోవాలి. రంజిత్‌రెడ్డి చేసిన ద్రోహానికి చేవెళ్ల నాయకులు బుద్ధి చెప్పాలి'అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### రేవంత్‌రెడ్డి 'లీకు వీరుడు'

'అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రస్తావనకు రాకుండా ఉండేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌ట్యాపింగ్ అంటూ యూట్యూబ్ చానళ్లకు డబ్బులిచ్చి లీకులు ఇస్తున్నాడు. కేసీఆర్‌ను బొందపెడతా అని రోత మాటలు మాట్లాడుతూ చౌకబారు విమర్శలు చేస్తున్నాడు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగవేసేందుకు రోజుకో స్కామ్ అంటూ ప్రచారం చేస్తూ కేసీఆర్ అధికారం నుంచి దిగి నాలుగు నెలలైనా యూటూయ్‌బ్ చానళ్లను అడ్డుపెట్టుకొని తిట్టిస్తున్నాడు. ఆరు గ్యారంటీలు పోయి ఆరు గారడీలు మాత్రమే రేవంత్ పాలనలో మిగిలాయి. రేవంత్ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగి హామీలు నెరవేర్చాలి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖమ్మం, నల్లగొండ నేతలే రేవంత్ ప్రభుత్వానికి మానవబాంబులు అవుతారు. కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశమంతా కలిపి 40 సీట్లు వచ్చే పరిస్థితి లేదు. బీజేపీని నిరోధించే శక్తి ప్రాంతీయ పార్టీల నేతలు మమతాబెనర్జీ, కేసీఆర్, కేజ్రీవాల్, స్టాలిన్ వంటి వారికి మాత్రమే ఉంది'అని కేటీఆర్ అన్నారు.

### కార్యకర్తల కోసం కాలికి బలపం

'ఇన్ని రోజులు పార్టీ, నాయకుల కోసం పనిచేసిన.. కార్యకర్తల కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతా. పదిమంది

మిగతా 7లో..





## 'గుడ్ ఫ్రై డే' చర్చీల్లో క్రైస్తవుల ప్రార్థనలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
నేడు క్రైస్తవులు 'గుడ్ ఫ్రై డే' జరుపుకున్నారు. చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే చర్చిలకు క్యూ కట్టారు. చర్చీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు. మంచినీరు, భోజనం పంపిణీ చేశారు. ఏసు క్రీస్తు ప్రాణ త్యాగానికి గుర్తుగా క్రైస్తవులు 'గుడ్ ఫ్రై డే' జరుపుకున్నారు. హైదరాబాద్ చర్చిల్లో తెలుగు, తమిళ్, మలయాళం, ఇంగ్లీష్ భాషలలో సర్వీసులు నిర్వహించారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



దూదిగాం సిఎస్ఐ చర్చ్ దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు సందర్భంగా భక్తులు దేవాలయం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 45 రోజుల ఉపవాస దీక్షలు ముగించుకొని ఏసుక్రీస్తు ప్రభువు సిలువలో మరణించిన సందర్భాన్ని స్థానిక సంఘ కాపరి రేవా. మోతే ప్రసాద్ అయ్యగారు భక్తులను ఉద్దేశించి ఈ విధంగా ప్రసంగించారు దేవాది దేవుడైన యేసు క్రీస్తు ప్రభువు పరలోకమును విడిచి పాపుల పాపుల రక్షణార్థమై ఈ లోకంలో కన్య గర్భం ద్వారా ఏతించి 33 సంవత్సరాలు ఆయన జీవించి పాపులందరి కొరకు ఒక మారే సిలువలో మరణించాడని వివరించారు భక్తులు ఉపవాస దీక్షలు ప్రారంభించి శుభశుక్రవారంతో ముగించినారు. ఎంతో భక్తి శ్రద్ధలతో దేవాలయంలో ప్రార్థనలు ఆరాధనలో మరియు యేసు క్రీస్తు ప్రభువు సిలువలో పలికిన ఏడు మాటలపై ధ్యానం ను సంఘ నాయకులు గుడ్ ఫ్రైడే వేడుక ప్రత్యేకతను వివరించారు ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి తో పాటు కమిటీ సభ్యులు సంఘ పెద్దలు స్థానిక దూదిగామ సంఘం పాలు పొంది ఆశీర్వదించబడినారు. దూదిగామకు అనుబంధంగా ఉన్న పోచంపాడు సోంపేట ముక్కాల్ సావేల్ గ్రామాలలో క్రైస్తవ భక్తులు గుడ్ ఫ్రైడే ఘనంగా జరుపుకున్నారు. కీర్తిశేషులు చింతపల్లి అమృతరావ్ దయామని కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నందిని రక్షించిన గోరక్షకులు..


టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ పట్టణంలోని నర్సీరోడ్ లో గల మారుతి మందిరం ప్రక్కన ఇండ్ల మధ్యలో నిర్లక్ష్యంగా వదిలేసిన గుంతలో పడిన నందిని గోరక్షకులు రక్షించారు. శుక్రవారం తెల్లవారుజామున గుంతలో పడి ఉన్న నందిని గమనించిన కొందరు పట్టణ ఏక చక్రేశ్వర గోశాల గోరక్షకులకు సమాచారం అందించడంతో వెంటనే గోరక్షకులు అక్కడికి చేరుకుని అగ్ని మాపక, మున్సిపల్ కార్మికులకు సమాచారం అందించారు. వెంటనే సంబందిత అధికారులు ఘటన స్థలానికి చేరుకోగానే వారితో కలిసి గోరక్షకులు గుంతలో పడివున్న నందిని రెండు గంటలు కష్టపడి బయటకు తీశారు. గాయాలపాలయిన నందికి గోపాల మిత్ర వైద్యులు బాలాజీ, ఆరిఫ్ లు వైద్యం అందించారు. ఈ సందర్భంగా గోరక్షకులు మాట్లాడుతూ పట్టణ ప్రజలు షాపుల ముందు, ఇండ్ల మధ్యలో, పంట పొలాల్లో ప్రమాద కరంగా ఉండే గుంతలు మూసి ఉండేలా చూసుకోవాలని కోరారు. పట్టణంలో చాలాసార్లు తెరిచి ఉన్న గుంతలల్లో మూగజీవాలు పడి ప్రమాదాలకు గురయ్యాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చక్రేశ్వర గోశాల రక్షణ టీమ్ సభ్యులు చరణ్, భావేశ్, వెంకటేష్, విలాస్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిని కలిసిన డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిసి ఫ్లవర్ బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆశీర్వదించండి సేవకుడిగా పనిచేస్తా

- ఢిల్లీలో ఉన్న నిజామాబాద్ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటా
- వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు
- ప్రజలు తగిన బుద్ధి చెప్తారు
- బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
ఆశీర్వదించండి సేవకుడిగా పనిచేస్తా.. పార్లమెంట్ సమావేశాలు నడిచినప్పుడు ఢిల్లీలో, మిగతా అన్ని రోజులు నిజామాబాద్ జిల్లాప్రజలకు అందుబాటులో ఉంటానని టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గంలో జరిగిన నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, రాజ్యసభ ఎంపి కే. ఆర్. సురేష్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అంతకు ముందు నందిపేట్ మండలం నంది గుడి వద్ద ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం నందిపేట్ మండలం పాదయాత్రలో పాల్గొన్నారు. నందిపేట్ మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా జూడా చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. నందిపేట్ మండల కేంద్రంలో గల శ్రీ సాయి బాబా గార్డెన్ ఫంక్షన్ హాల్లో నందిపేట్, డొంకేశ్వర్ మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశములో పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. బాజిరెడ్డి అంటేనే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే మనిషినని నాకు పేరుందని అది మీ అందరికీ తెలుసునన్నారు. ఎంపీగా గెలిపిస్తే మరింత సేవ చేసుకుంటానని అన్నారు. అసెంబ్లీ ఎలక్షన్ లో ప్రజలు దురాశకు పోయి దుఃఖాన్ని తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అబద్ధ ప్రచారాలను నమ్మి మోసపోయారని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ పోయిందని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కడ అని, మూడు పంటలకు ఇస్తానన్న రైతుబంధు ఎక్కడని, 24 గంటల కరెంటు ఎక్కడని, రెండు లక్షల రుణమాఫీ ఎక్కడని, కాంగ్రెస్ పార్టీ 420 హామీలని ప్రజలకు అబద్ధపు మాటలు చెప్పి అధికారం సాధించారన్నారు. ఇప్పుడు ప్రజలను అరిగోస పెడుతున్నారని వడ్లకు అదనంగా 500 బోనాస్ ఇచ్చి వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారని, ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని, రైతులకు కరెంటు లేక బోరుబావులు ఎండిపోయి పంటలు ఎండిపోయి రైతన్నలు హరిగోస పడుతున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపో వద్దని, ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని ఒక్కసారి అవకాశం ఇస్తే నేనేంటో నిరూపిస్తానన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం లేకున్నా, కేంద్రంలో మా ప్రభుత్వం లేకున్నా ఇప్పుడున్న ఎంపీ కంటే అత్యధికంగా నిధులు తెచ్చి బాజిరెడ్డి గోవర్ధన్ అంటే ఏంటో నిరూపిస్తానన్నారు. బాజిరెడ్డి అంటే మాటలు చెప్పే వ్యక్తిని కాదని పనులు చేసే వ్యక్తిని, నాకు అవకాశం ఇచ్చిన నియోజకవర్గాలలో అభివృద్ధి చేసి చూపించానని అది చూసి నాకు ఓటు వేయాలని కోరారు. నాకు ఆర్మూర్ తో ఎంతో అనుబంధం ఉందని, ఇక్కడి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ఓట్లు వేసి రెండవ స్థానంలో నిలిచారని, ఈసారి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించుకో వాలని, మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా అర్ధరాత్రి అని తేడా లేకుండా అందుబాటులో ఉంటానని అన్నారు. నేను రూరల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఇక్కడి నుంచి ఎంతో మంది ప్రజలు వారి సమస్యలు చెప్పుకోవడానికి వస్తే వారి సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేశానని, ఏప్పుడు కూడా మీది నా నియోజకవర్గ కాదని పట్టించుకోకుండా ఉండలేదని అన్నారు. ఈ నియోజకవర్గంలో నుంచి నా వద్దకు వచ్చిన సమస్యలు విని నా వంతు సహాయాన్ని అందించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్, ఎంపీపీ సంతోష్, జెడ్పీటీసీ, మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి
ఎడపల్లి మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు సిలువ వేయబడిన రోజును స్మరించుకుంటూ మండల కేంద్రంలోని బేతనియా ఫెలోషిప్ చర్చితో పాటు వడ్డేపల్లి, ఎమ్మెస్సిఫారం, పోచారం, ఏఆర్పీ క్యాంప్,తదితర గ్రామాలలో



గుడ్ ఫ్రైడేను క్రిస్టియన్లు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు.యేసుక్రీస్తు సిలువలో చివరిగా పలికిన ఏడు మాటలను ఎడపల్లి చర్చి ఫాదర్ తిమోతి రాజు భక్తులకు బోధించారు. గుడ్‌ఫ్రైడే ఆవశ్యకతను తెలియజేశారు. క్రీస్తు మరణించి తిరిగి లేచిన దినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఈస్టర్ వేడుకలు నిర్వహించనున్నట్లు పాస్టర్ తిమోతిరాజు తెలిపారు.అనంతరం పలు చర్చిల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్
బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు కాంగ్రెస్ పార్టీ బోధన్ పట్టణ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం బోధన్ పట్టణంలో గల కోర్టు సముదాయ భవనంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా గెలుపొందిన పోశెట్టి, కోటేశ్వర్ రావు లకు కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రకరణ్ తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్‌లో టాటా ఐపిఎల్ ఫన్ పార్క్

- మార్చ్ 30, 31 తేదీలలో ఉమెన్స్ గ్రౌండ్ లో ఏర్పాటు
- క్రికెట్ లవర్స్ కోసం భారీ తెరల ద్వారా వీక్షించే అవకాశం
- ఉచిత ప్రవేశాన్ని అభిమానులు సద్వినియోగం చేసుకోవాలి
- బీసీసీఐ ప్రతినిధి సత్యపాల్, నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్
టాటా ఐపిఎల్ ఇంతకుముందు కంటే పెద్దగా క్రేజీగా, భారీ తెరల వీక్షించే అవకాశం నిజామాబాద్ క్రికెట్ అభిమానులకు కలిగిందని బీసీసీఐ ప్రతినిధి సత్య పాల్, నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐపిఎల్ అంటేనే ఈలలు, చీరింగ్ ముఖానికి పెయింటింగ్, గట్టిగా కేకలు పెట్టడం, క్రేజీ విన్యాసాలతో ఈసారి అంతా అభిమానులు హడావిడి అని, క్రికెట్ క్రీడాకారులు అభిమాన జట్టు పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేసే వేదిక ఐపీఎల్ ఫన్ పార్క్ అన్నారు. అభిమానుల కోసం ఐపీఎల్ 2024 ఫ్యాన్స్ పార్క్ మీ ముందుకు వచ్చిందని, మన నిజామాబాద్ లోని ఉమెన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రౌండ్ లో మార్చ్ 30, 31న రెండు రోజులు నిర్వహించనున్నామని అన్నారు. శనివారం 30న సాయంత్రం 5 : 30 నిమిషాలకు ప్రారంభించనున్నామని, నిజామాబాద్ క్రికెట్ అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెద్ద స్క్రీన్ పై క్యాప్చర్ చేయబడిన ప్రతి ఉత్కంఠ భరితమైన క్షణంతో ప్రతి వేదిక లైవ్ యాక్షన్ ను ప్రసారం చేస్తూ అభిమానులకు స్టేడియం వంటి అనుభూతిని కలిగిస్తుందని అన్నారు. ఐపీఎల్ అధికారిక స్పాన్సర్స్ ద్వారా మ్యూజిక్, మర్చం డైజ్, ఫుడ్ స్టాల్స్, పానీయాలు, వినోదాత్మక కార్యకలాపాలతో వినోదం ఉద్వేగం రెట్టింపు అవుతుందని అన్నారు. ప్రతి సీజన్ ఇంతకుముందు కంటే పెద్దదవుతుందని, ఈసారి పది లక్షలకు పైగా క్రికెట్ అభిమానులు ప్రేమికులు ఊహించని సంఖ్య ఫ్యాన్స్ పార్క్ లో అభిమానాన్ని అనుభవిస్తారని అన్నారు. బౌండరీస్, హ్యాట్రిక్స్, స్పిన్స్ పై కిడ్స్ చూడడానికి మీ నగరంలో మీకు దగ్గరలో ఉన్న




ఫ్యాన్ పార్కులు ఈ అభిమానాన్ని చూపించాలని కోరారు. మహిళలకు, సీనియర్ సిటిజన్స్ కు వేరువేరుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఇన్నింగ్ లో ఒకరి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి జెర్సీ అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రికెట్ అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
30-03-2024



# నిజామాబాద్ అర్బన్‌లో బిఆర్ఎస్ పార్టీకి షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం
- ఆమెతోపాటు 20 మంది మాజీ కార్పొరేటర్లు
- కాంగ్రెస్ కండువాతో ఆహ్వానించిన ప్రభుత్వ సలహాదారుడు అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గులాబీ పార్టీలో కీలక పదవులు పోషించిన పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులకు విసిగి వేసారిన వీరంతా అధికార పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి పుచ్చుకున్నారు. ఇందులో ప్రధానంగా మాజీ మేయర్ ఆకుల సుజాత తో పాటు పలువురు కార్పొరేటర్లు గులాబీ పార్టీని వీడి హస్తం పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పావుల కదూపుతున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పార్టీ బలోపేతానికి పటిష్టమైన ఏర్పాట్లతో ముందుకు వెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికలు సమిపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ నిజామాబాద్ చేపట్టింది. ఇందులో భాగంగా నిజామాబాద్ మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం తోపాటు దాదాపు 20 మంది మాజీ కార్పొరేటర్ లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పార్టీ కండువాతో ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నిజామాబాదు మాజీ కార్పొరేటర్లు తేజశ్విని శ్రీనివాస్ రెడ్డి, అంతరెడ్డి లత దేవేందర్ రెడ్డి, గంగామణి నరేందర్ గౌడ్, గోపు సుగుణ లక్ష్మణ్, పప్పుల విజయ భజన్న, టీ. చంద్రకళ, శ్రీహరి నాయక్, పంచారెడ్డి సూరి, పోతుల పురుషోత్తం ఉన్నారు. అదేవిధంగా ముత్యాల ప్రకాష్ జెండా బాలాజీ గుడి మాజీ చైర్మన్, చిన్నమనేని గంగారెడ్డి, ఇద్దండి మధుసూదన్ రెడ్డి, మావూరి పెద్దులు, బాబురావు, చింతకాయల రంజిత్, అపర్ణ, కృష్ణ, మాకు రవి, రమేష్, వీర్ కుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డికి నవీపేట్ మండల నాయకుల మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు నవీపేట్ మండల నాయకులు పూర్తి మద్దతును తెలుపుతున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆయనను గెలిపించుకునేందుకు తమవంతుగా పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నవీపేట్ మండల ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకి అందిస్తామని తెలిపారు.

## రాష్ట్ర ఆగ్రో చైర్మన్‌ను సన్మానించిన అమృత ఆదిత్య చిట్ ఫండ్స్ మేనేజ్మెంట్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్రాజ్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో అమృత ఆదిత్య చిట్ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దిగంబర్ , మేనేజర్ ఎల్లప్ప తోపాటు, అమృత ఆదిత్య చిట్ఫండ్స్ పార్ట్నర్స్ , స్టాఫ్ సన్మానం మహొూత్సవంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ సిద్ధ రామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహన అధికారి శ్రీధర్ తెలిపారు. ఐదు రోజులపాటు స్వామి వారి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరగనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ ఒకటిన స్వామివారి కళ్యాణం జరుగుతుంద న్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఆలయం వద్ద అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు

## పెద్ద మల్లారెడ్డిలో పోలీసులు కవాతు



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో పోలీసులు కవాతు నిర్వహించారు. కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాల పోలీసులు గ్రామంలోని పలు కాలనీలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల దృష్ట్యా ప్రజలందరూ నిబంధనలు పాటించాలన్నారు. ఆయనతోపాటు బిక్కనూర్ సిఐ సంపత్ కుమార్, ఎస్సై సాయి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## వారసంతాను కుమ్మరి గల్లీలో కొనసాగించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

ఆదివారం జరిగే వారసంతను కుమ్మరి గల్లీలో కొనసాగించాలని పట్టణ ప్రజలు కోరారు. పట్టణంలో సిద్ధ రామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆదివారం జరిగే కుమ్మరి గల్లీలో గల సిద్ధగిరి, రామగిరి సమాధుల వద్ద కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈవో శ్రీధర్ కోరారు. కొంతమంది వ్యాపారులు గాంధీ వద్ద దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అలా కాకుండా అన్ని దుకాణాలు అక్కడే ఉండాలన్నారు.

## బీర్కూరులో పదవ తరగతి విద్యార్థిని అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్ష రాస్తున్న ఓ విద్యార్థిని అదృశ్యం అయింది. బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. శుక్రవారం చివరి పరీక్ష రాసిన విద్యార్థిని అదృశ్యమైంది. ఈ విషయం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రేమించిన యువకుడితో వెళ్లిపోయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే కోణంలో పోలీసులు సైతం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కాసుల బాలరాజ్‌ని సన్మానించిన పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయం సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయం (వాసవి కాలనీ) తరపున దేవాలయం పురోహితులు భగవత్ రాఘవేందర్ శర్మ , కమిటీ సభ్యులు అందరూ కలిసి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ ఛైర్మెన్ గా నియమితులైనటువంటి కాసుల బాలరాజుకి శుక్రవారం ఆలయం తరఫునుంచి సన్మానం చేయడం జరిగినది. వారు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేయాలని, శ్రీ పంచముఖ ఆంజనేప య స్వామి ఆశీస్సులు ఏలపుడు ఉండాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖి ఆలయ కమిటీ ప్రతినిధులు, వాసవి కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన మాజీ సర్పంచులు..

## బిజెపి అభ్యర్థికి రుద్రూర్లో ఘన స్వాగతం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పార్టీలకు ప్రజల నుంచి మద్దతు పెరుగుతుంది. బిజెపిలో చేరికలు పార్టీ క్యాడర్లో జోష్ నింపింది. బిబి పాటిల్ గెలిపే లక్ష్యంగా భాజపా కార్యకర్తలు కదం తొక్కుతున్నారు. బాన్సువాడ నియోజకవర్గం లోని పొతంగల్, కోటగిరి, రుద్రూర్ మండలాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం రుద్రూర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమం కు ఎంపీ బీబీ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

బి ఆర్ఎస్ కు చెందిన 50 మంది కార్యకర్తలు, మాజీ సర్పంచులు, బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. భాజపా అభ్యర్థిగా మొట్టమొదటిసారిగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీబీ పార్టీలకు భాజపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించి మోడీకి బహుమతికి ఇద్దామని పేర్కొన్నారు. ఎంపీగా కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఈ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు అదేవిధంగా మోడీ ఈ దేశం అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి కార్యకర్త గడపగడపకు ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎన్నికల ఇన్చార్జ్ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు కుమారి అరుణతార ప్రబా రి మైపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, బిజెపి బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా తో పాటు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అందోల్ టిఆర్ఎస్ విస్తృతస్థాయి నియోజకవర్గ సమావేశం



**పోచారం శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జోగిపేట లో జరిగిన జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బారాస పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , జహీరాబాద్ పార్లమెంట్ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , ఆందోల్ మాజీ శాసనసభ్యులు క్రాంతి కిరణ్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

# కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యంతోనే రైతుల సంక్షోభం

**మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి, సింగారం తండా, మొండికుంట తండాల గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను శుక్రవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి. కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యం వల్లనే వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్ళింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాళేశ్వరం ఎస్సారెస్పీ ఆయకట్టు ఎడారిలా మార్చారని విమర్శించారు. ఎక్కడ కేసీఆర్ కు పేరు వస్తుందో అని అక్కస్సుతో కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టుని నిష్ప్రయోజనం చేశారు. నీటిని ఎత్తిపోసి కష్టకాలంలో ఉన్న రైతులకు ఇవ్వాలన్న కనీస సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలతో రైతులు బోరున విలపిస్తున్నారు.. ఎండిపోయిన పంట పొలాలను ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే వెళ్లి పరిశీలించాలన్న సోయి కూడా లేదన్నారు. మంత్రులకు దమ్ముంటే రైతుల వద్దకు వెళ్లి ఎండిపోయిన పంట పొలాల వివరాలను తెలుసుకోవాలి కోరారు. ప్రకృతి తెచ్చిన కరువు కంటే కూడా పాలకుల నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యం వల్లనే ఎక్కడికి అక్కడ పంటలు ఎండిపోయాయి. కేసీఆర్ మీద కోపంతో రైతులకు శిక్ష వేశ నేడు సాగునీరు త్రాగునీరు ఇయ్యకుండా చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరంలో ఎత్తిపోతలు చేసినట్లయితే నేడు ఈ దినస్థితికి రైతులు చేరుకునేవారు కాంగ్రెస్ పార్టీ వాళ్లు రైతు వ్యతిరేక ప్రభుత్వం...ఎస్సారెస్పీ ఫేజ్-2 కింద నీళ్లు ఇస్తాం, పంటలు సాగు చేసుకోమని చెప్పి మరీ రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అని అన్నారు.15 రోజుల పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువలు నీళ్లు రాకపోవడంతో, పంట పొలాలు వెనుకబడి నేడు రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూసినట్టు తెలిపారు. సుమారు తుంగతుర్తి మండలంలో వేలెకరాల నష్టపోయినట్లు, నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు రూ.25 వేలు ప్రభుత్వం ఇచ్చే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలు, చెరువులు, కుంటలు కనిపిస్తున్నాయి.ఎండిపోయిన పలువులు రైతుల కుటుంబాలతో ముచ్చటించారు. ఎకరాకు 25 వేల నుండి 30000 పెట్టుబడి పూర్తిగా నష్ట పోయినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులను రారాజు చేసిన ఘనత కేసీఆర్ దే.. నాని అన్నారు. తక్షణమే జిల్లా మంత్రులు ఎండి పోయిన పొలాలను పరిశీలించి రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ 500 బోనస్ రైతు భరోసా నేటి వరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ ఎంపీటీసీ కవిత, ఎస్ ఏ రజాక్ సోమశేఖర్ గౌడ్ గుండ గాని రాములు గౌడ్ సురేష్ గౌడ్ కరెట్లపల్లి ఉప్పలయ్య రఘునందన్ రెడ్డి శంకర్ నాయక్ మామిడి వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-03-24)F_times of varha main (13-2).qxd 3/30/2024 6:17 AM Page 4



## సంక్షేమ హాస్టలల్లో పెండింగ్లో ఉన్న బిల్లులనూ ప్రభుత్వం విడుదల చేయాలి

**ఏఐఎస్బి రాష్ట అధ్యక్షులు జవారే రాహుల్, జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న (ఎస్.సి,ఎస్.టీ,బీ.సి) సంక్షేమ హాస్టలల్లో పెండింగ్లో ఉన్న బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనీ ఆల్ ఇండియా స్టూడెంట్స్ రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ హాస్టలల్లో గత పది నేలల నుంచి ఎటువంటి బిల్లులు రాలేదని హాస్టలల్లో ఉన్న వార్డెన్లు వారి సొంత డబ్బులతోనే కిరాణా షాపులల్లో ఉద్దెర పెట్టి వంట సామాగ్రి కొనుగోలు చేశారాని వారు అన్నారు. బిల్లులు రాక హాస్టల్ వార్డెన్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హాస్టల్లో ఉన్న ఎలక్ట్రానిక్స్ రిపేరింగ్ టాయిలెట్స్ బాత్రూమ్స్ రిపేరింగ్ చేయించిన బిల్లులు కూడ విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులనూ వెంటనే చెల్లించాలి అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చెయ్యాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, రమేష్ను నరేష్, పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - రామంపేట మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో శారద ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన రామాయంపేట మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ టైటానిక్ నావ లాంటిదని అది నావలాగా సముద్రంలో మునిగి పోతుందని ఆయన అన్నారు. మెదక్ జిల్లాలో కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబ్బులే పెట్టుబడిగా కబ్జాలే ఆస్తులుగా కాళ్ళు మొక్కుడే ఇంకో పెట్టుబడిగా వీరు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు రాబోతున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. గతంలో మెదక్ నియోజకవర్గం నుండి బిజెపి ఎంపీగా నరేంద్ర పోటీ చేసి గెలు పొందిన దాఖలాలు తప్ప ఇప్పటివరకు ఎవరు గెలుపొందలేరని ఆయన పేర్కొన్నారు. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వాన ముందుకు నడుస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి మెదక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎంపీగా గెలిపించి మెదక్ నియోజకవర్గంపై బిజెపి జెండా ఎగరవేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నందా రెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల బిజెపి పట్టణ అధ్యక్షుడు భానుచందర్, బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, కోడపర్తి నరేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ హిందూ పరిషత్ రామాయంపేటలో గోటి తలంబ్రాల కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - రామయంపేట్ మెదక్

రామాయణంపేట లోని భద్రాచలంలో శ్రీరామనవమి కల్యాణానికి గోటితో ఒలిచి తలంబ్రాలు మాత్రమే వాడుతారు. గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు శుక్రవారంనాడు విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ఆధ్వర్యంలో భారత మాత మందిర్ లో గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామ నామాన్ని స్మరణ చేస్తూ గోటితో ఓడ్లను ఒలిచి రామభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ గారు పాల్గొని మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అభినందనీయమన్నారు. మా ఆహ్వానం మేరకు మా గ్రామానికి వచ్చి మమ్మల్ని గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనే అవకాశ భాగ్యాన్ని కలిగించ్చారని రామకోటి రామరాజును భక్తులందరూ అయోధ్య మందిర జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గోటి తలంబ్రాలు మొదటిసారిగా మా గ్రామానికి తీసుకొచ్చి మమ్మల్ని కూడా శ్రీరాముని కల్యాణ తలంబ్రాల్లో పాలు పంచుకునే మహాభాగ్యాన్ని కల్గించిన రామకోటి రామరాజు భక్తి అపూర్వమని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్రు శక్తి జిల్లా సంయోజిక అంతలక్ష్మి, పుట్టి మల్లేశం, వేలూరు రవేందర్, ముత్యాలు, రమణ, లక్ష్మీ నారాయణ, చంద్రకళ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే క్రాస్ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గుడ్ ఫ్రైడే సందర్భంగా సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టర్ రేవ్. ఎ. శ్రీనివాస్ దైవ పార్ధనాల నడుమ కార్యక్రమం ప్రారంభమైంది, గుడ్ ఫ్రైడే సందర్భంగా మానవాళి మనుగడ కోసం సిలువ మరణం పొందిన యేసుక్రీస్తు స్మరించుకున్నారు. ప్రేమ, దయ, జాలి, కృప, కరుణ యేసుక్రీస్తు మానవాళికి అందించిన సందే శాలుగా పాస్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మానవాళి మనుగడ కోసం యేసుక్రీస్తు సిలువ మరణం పొంది తిరిగి లేచిన కథాం శంతో నిర్వహించిన క్రాస్ ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. స్థానిక ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సనత్ నగర్ పురవీధుల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ లోని మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సిఎస్ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్లెమెంట్, జెరుషం ప్రకాష్, జోవార్ కెన్నేడీ, రాజగోపాల్ పర్యవేక్షణలో కొనసాగింది..



## క్రీడలు అంటనే గెలుపు ఓటమి

**క్రీడల ద్వారా పోటీతత్వం అలవర్చుకోవాలి**

**ఆర్మూర్ ఎంపీపీ పస్కా నర్సన్న**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, విద్యార్థులు చదువుతోపాటు పోరాట తత్వాన్ని అలవర్చుకోవాలని ఆర్మూర్ ఎంపీపీ పస్కా నరసన్న పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ యు ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, ప్రస్తుత ఆర్మూర్ ఎంపీపీ పస్కా నరసన్న ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ క్రీడల ద్వారా విద్యార్థులు ఉద్యోగాల్లో రాణించడానికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. దానితోపాటు ఈ పోటీలను నిర్వహిస్తున్న ఎన్ ఎస్ యు ఐ యూనివర్సిటీ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు రాజేందర్, సాగర్ నాయక్, ఉపాధ్యక్షులు మహేష్, అనిల్, నవీన్, విజయ్ కుమార్, అశ్విన్, నిరంజన్ తదితరులు

## ఘనంగా ఎలిమ్ ఎమ్.బి. చర్చిలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో ఎలిమ్ ఎమ్.బి. చర్చ్ శుక్రవారం గుడ్ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రార్థనలు కొనసాగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు పాస్టర్ వద్ద దైవ ఆశీర్వాదాలు పొందారు. శుభ శుక్రవారం యేసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు కావడంతో భక్తులు ప్రత్యేక ప్రార్థనలతో ధ్యానించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రేవ్. జి.కే. ప్రసాద్ దైవసందేశం అందించారు, శిలువ పై యేసు క్రీస్తు పలికిన తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించారు. ప్రభువైన యేసుక్రీస్తు కల్వరి శిలువలో తన రక్తం చిందించడం వల్ల సర్వమానవాళికి విమోచన కలిగిందన్నారు. యేసు క్రీస్తు ను సిలువ వేసిన రోజునే క్రైస్తవులు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటిగా గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటామన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలిమ్ ఎమ్.బి. చర్చి లో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి యేసు క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా యూత్, మహిళా కమిటీ వారు ప్రత్యేక గుడ్ ఫ్రైడే గీతాలను ఆలపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో చర్చి చైర్మన్ ఎంజే. పరంజ్యోతి, కార్యదర్శి సుదర్శనం, కోశాధికారి సంజీవ్, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## పార్లమెంట్ ఎన్నికల కోడ్లో భాగంగా పోలీస్ తనిఖీలు

**2.50లక్షల పట్టివేత**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్లో భాగంగా శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఆత్మకూరు - నెమ్మికల్ గ్రామాల మధ్యలో గల రోడ్డు పై ట్రాలీ ఆటోను తనిఖీ చేశారు. మద్రిపెడ బంగ్లాకు చెందిన బోయిని మల్లేష్ అనే వ్యక్తి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో 2.50లక్షల నగదు స్వాధీనం చేసుకొన్నట్లు పోలీస్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు ను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

## ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుతో బీజేవైఎం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుతో చింతకాని మండల బీజేవైఎం మండల అధ్యక్షుడు కొండ గోపి , యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్ సత్తెనపల్లి గోపి, మట్ట ఉపేందర్ .



## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులు భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గారిని హైదరాబాద్ గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి జలంధర్, దేవరపు రమేష్, మాచర్ల యాకన్న, మాచర్ల రామ్ ఆజాద్ కాస్ట్రో, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
30-03-2024


# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం

### నగర తొలి మహిళా మేయర్ గా సేవలందించా.. ప్రజల సేవలో తరిస్తా

### మాజీ నగర తొలి మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగర తొలి మహిళా మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ లో కీలక పాత్ర పోషించి, రాజకీయంగా సేవ చేస్తూ పట్టణ ప్రజల మన్ననలు పొందినప్పటికి బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పొంది, అర్బన్ ఎమ్మెల్యే సైతం ఓడిపోవడంతో పాటు ప్రజా సేవకు దూరం కావొద్దని, ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో అకుంఠిత దీక్షాపరులు, పట్టు వదలని విక్రమార్కులు, తెలంగాణ ప్రజల సంపూర్ణ దీవెనలు పొంది ప్రజా సేవసేవలో తరిస్తున్న రాష్ట్ర రథసారథి ఎనుముల రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు నచ్చి, కాంగ్రెస్‌లో వారి బాటలో నడవాలని నిజామాబాద్ నగర మాజీ కార్పొరేటర్లు, నాయకులతో కలసి కాంగ్రెస్‌లో చేరినట్లు ఆకుల సుజాత శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేను నిజామాబాద్ నగర తొలి మహిళా మేయర్ గా ఉన్నంత కాలం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ఎటువంటి మచ్చలేకుండా ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా, మాపై ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రజలకు సేవ అందించి ప్రజల మన్ననలు పొందామని, ఇప్పుడు కూడా పట్టణ ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహాయ సహకరాలతో పాటు మా నాయకులు తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను, అరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు సేవాలందిస్తామని తెలిపారు. నా వెంట వస్తున్న నాయకులకు కాంగ్రెస్ పార్టీతో కలసి పని చేసే అవకాశం కలిపిస్తున్న సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి దీప దాస్ మున్షి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి, నగర అధ్యక్షుడు కేశ వేణుకు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తహెర్ బిన్ హందాన్ కు, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డికి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాడ్సి శేఖర్ గౌడ్ కు, అంతిరెడ్డి రాజిరెడ్డి, నరాల రత్నాకర్, భక్తవత్సలం, గడుగు గంగాధర్, ముప్పు గంగ రెడ్డి, అరికేల నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నగేష్ రెడ్డి, అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి, రామర్తి గోపి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# నగర ప్రజలు తాగేందుకు నాచు, చెత్త పేరుకున్న త్రాగునీరు అందిస్తున్నారా..

### వారం రోజుల్లోగా దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

### అస్తవ్యస్తంగా మారిన అలిసాగర్, ఖిల్లా వాటర్ ఫిల్టర్ బెడ్ల పరిశీలనలో ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగర ప్రజలు తాగే నీరు అందించడంలో సంబంధిత శాఖ నిర్లక్ష్యాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా నిలదీశారు. ఫిల్టర్ బెడ్లలో సందర్శించిన అనంతరం అందులో పేరుకుపోయిన చెత్త, నాచు చూసిన ఆయన సంబంధిత అధికారులపై ఆ గ్రామ వ్యక్తం చేశారు. ఇందూర్ జిల్లా నగరపాలక సంస్థ మంచినీటి కోసం నిర్మించిన అలిసాగర్, ఖిల్లా వాటర్ ఫిల్టర్ ప్రాజెక్టులను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు రోబోయే ఎండాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని నాగరాలలో పలు డివిజన్లో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో, ప్రజలు త్రాగే మంచినీటి ఫిల్టరింగ్ ఎలా జరుగుతుందని పరిశీలించడానికి రావడం జరిగిందన్నారు. అలిసాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 0.30 టీఎమ్సి ఉండగా ఇప్పుడు ఉన్న నీటి సామర్థ్యం రెండు నెలలకు సరిపోతుందని తెలియజేసారు. కానీ సగం యంత్రాలు పనిచేయడం లేదని, అధికారులు నిర్లక్షంగా వ్యవహారిస్తున్నారని వారిపై మండిపడ్డారు. ఖిల్లా వాటర్ ఫిల్టర్ కూడా చాలా దారుణమైన దుస్థితి ఉందని, సరైన మెయింటెనెన్స్ లేక ఫిల్టర్ అయిన నీటిలో నాచు, వేస్ట్ పదార్థాలు చెత్త పెరుకపోయి ఉన్నాయని, ప్రజల జీవితాలతో ఇరిగేషన్ అధికారులు ఆడుకుంటున్నారని, అధికారుల నిర్లక్షనికి ఇది నిదర్శం అని మండిపడ్డారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ కీ ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో దీని పై నివేదిక ఇవ్వాలని, యంత్రాలు అన్ని పనిచేసేవిధంగా చర్యలు తీసుకొని, స్వచ్ఛమైన త్రాగు నీటిని నగర ప్రజలకు అందించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్ ఎం సి కార్పొరేటర్స్, మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి చేనేత కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలి

### దోర్నాల గజేందర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు,దోర్నాల గజేందర్ శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ పద్మశాలీలకు గత ప్రభుత్వంలో అందినటువంటి చేనేత మిత్ర పథకం చేనేతకు చేయుత పథకం ద్వారా మగ్గం కలిగిన ప్రతి ఒక్క చేనేత కార్మికునికి తన యొక్క ఖాతాలో నులు సబ్సిడీ కింద రూ.3000లు జమ చేసేది ఇందులో నేత కార్మికునికి రూ.2000లు అతని చేతి కింద ఉన్న 2 ఇద్దరు సహాయకులకు 500/- చొప్పున గత ప్రభుత్వం అందించేది. త్రిబుల్ స్కీం ద్వారా కార్మికుల రూ.2000/-కట్టినట్లయితే రూ.4000లు జమచేసి మొత్తం సొమ్మును కార్మికునికి అందించేది. పద్మశాలీలకు చేనేత బంధు పథకం ద్వారా మరణించిన చేనేత కార్మికునికి 5,00,000 ఐదు లక్షల రూపాయలు,అందించేది తెలంగాణలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఈ పథకాలన్నీటిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,చేనేత కార్మికులు, తదితరులు,పాల్గొన్నారు.

# ఫోన్ టాపింగ్ కేసులో ముందుగా జైలుకెళ్లవలసింది హరీష్ రావే..

### మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపణ

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



బీ ఆర్ఎస్ మునిగిపోతున్న టైటానికి షిప్ అని అన్నారు మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ టైటానిక్ షిప్ నుంచి బయటకు రావాలన్నారు. రంజిత్ రెడ్డి నుంచి కడియం కావ్య వరకు బీఆర్ఎస్ ను వీడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉ ండగా అక్రమాలు చేశారని ధ్వజమెత్తారు. మామకు మించి అబద్ధాలు ఆడటం హరీశ్ కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు రఘునందన్ రావు. ఫోన్ ట్యాపింగ్ లో మొదట జైలుకు వెళ్లాల్సింది హరీశ్ రావేనన్నారు. జిల్లాలో 78 కేసులు పెట్టుకుని జై తెలంగాణ అన్నది తానేనన్నారు. తాను ఎవరి జోలికి వెళ్లను..తన జోలికి వస్తే ఊరుకోనని చెప్పారు. 17 స్థానాలను గెలిచి మోడీకి కానుకగా ఇస్తామన్నారు. దుబ్బాక ఎన్నికల్లో తనను ,తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టారని.. రఘునందన్ కొడితే బీఆర్ఎస్ మొత్తం మునిగిపోయిందన్నారు. గల్లీలో ఏది ఉన్నా.. ఢిల్లీలో మోడీ ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా కానీ పనులు ఐదేండ్లలో చేసి చూపిస్తానని చెప్పారు. మెదక్ ఆత్మగౌరవాన్ని కాపాడేలా పనిచేస్తానని చెప్పారు. మెదక్ ఎన్నిక ఏకపక్షమన్నారు.

# ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్న గ్రేట్ బాంబే సర్కస్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వనస్థలిపురం డివిజన్ ఆటోనగర్ జింకల పార్క్ సమీపంలో ఇసుక లారీల అడ్డా పక్కన సర్కస్ బాంబే సర్కస్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రమేష్ కుమార్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ విచ్చేసి గ్రేట్ బాంబే సర్కస్ ఎండి సంపత్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గ్రేట్ బాంబే సర్కస్ విన్యాసాలను తలకించేందుకు ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ బాంబే సర్కస్ పిఆర్ఓ సంపత్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలుగుదేశం పార్టీ తెలుగుజాతిని విశ్వవిఖ్యాత ను చేసిన తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అభిమానులకు కార్యకర్తలకు నేతలకు నందమూరి అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ శుక్రవారం రోజున ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెంటరీ పార్టీ ఆధ్వర్యంలో కేతినేని హరీష్ సారధ్యంలో తెలుగుదేశం పార్టీ చింతకాని మండల సీనియర్ నాయకులైన నన్న క గోపాలరావుని నున్న తాజుద్దీన్‌ని, తేలుకుంట్ల శ్రీనివాసరావుని, తాళ్లూరి శేషయ్య ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కూకట్ పల్లి కేపి హెచ్ బి 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, రమ్య గ్రౌండ్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం తెదేపా కుటుంబసభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, వేములపల్లి రాజా, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాస్తి రమాదేవి, కాకర్ల గోపికృష్ణ, చంద్రరావు, కంచర్ల శ్రీను, రాజా, కట్టా నరసింగరావు, ఆనందరావు, సాంబశివరావు, నారాయణరావు, వడ్లమూడి శ్రీను, చెరుకూరి రవి, కిలారి బాబు, సిరివరపు మధు, అశోక్ కంఠమనేని, మదన్మోహన్, వెంకట్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి శుభాకాంక్షలు

### తెలియజేసిన తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ,

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



చేవెళ్ల ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ ఛైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, పుప్పాల వివేక్, చేతన్, సందీప్, నిఖిల్, విజయ్, అవినాష్, బాబు టింకు, పవన్, శ్రీకాంత్, సంతు, జయమ్మ, లక్ష్మి, సోనాలి, భాగ్యమ్మ తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ చేవెళ్ల నుంచి ఎంపీ గా పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డి ని ఎంపీగా ప్రజలు ఏ విధంగానైతే గతంలో గెలిపించారో అదేవిధంగా ఈసారి కూడా అధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలని చేవెళ్ల ప్రజలందరినీ కోరడం జరిగింది...

# మండల బిజెపి నాయకుల సమావేశం

### లో పాల్గొన్న ఖమ్మం భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు స్వాగతం పలికారు. కోదండ రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైక్ బైక్ ర్యాలీతో గ్రామంలోని వంకాయలపాటి రామయ్య కళ్యాణ మండపానికి చేరుకొని చింతకాని మండల బిజెపి నాయకుల సమావేశంలో పాల్గొన్న ఖమ్మం భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు . రానున్న ఎన్నికల్లో పాటించవలసిన విధి విధానాలను పార్టీ గెలుపు కోసం పటిష్టంగా కృషి చేయాలని నిర్దేశంచేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్య నారాయణ ,చింతకాని మండల అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, యువ మోర్చా అధ్యక్షులు కొండ గోపి , యువమోర్చే ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి ,జిల్లా కిషన్ ఉపాధ్యక్షులు మద్దిన్ని వెంకటేశ్వర్లు , ఓబిసి మండల అధ్యక్షుడు తాతారావు ,ఎస్సీ జిల్లా వర్గ సభ్యుడు సికిందర్ ,సిద్దు మియా, అనగాని రామారావు, వగ్ర శీను ,ముకుందరావు నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బ్లాస్టింగ్‌లో గాయపడిన కార్మికులను పరామర్శించిన

### ఇంచార్జి బండి రమేష్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి హనర్ నిర్మాణ సంస్థలో ప్రమాదవశాత్తు బ్లాస్టింగ్‌లో ఇద్దరు కార్మికులు 1) హరిలాల్ వయసు :54 : లేబర్ వెస్ట్ బెంగాల్ ( సీరియస్లీ ఇంజూర్డ్ ) 2)పంకజ్ ఆలం ఎండీ సాహేది వయ సు :32 లేబర్: బీహారీ (సింపుల్ ఇంజూరీస్) లు గాయపడ్డారు. అమోర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూనారు వారిని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ . బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ . ఎక్స్ ప్రెసిడెంట్ షేరి సతీష్ రెడ్డి, ఎక్స్ డివి జన్ ప్రెసిడెంట్ చున్నూ పాషా పరామర్శించడం జరిగింది..



TIMES OF VARTHA (30-03-24)F_times of varha main (13-2).qxd 3/30/2024 6:17 AM Page 6



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజామాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజామాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి, అదేవిధంగా పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పలు అంశాలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, పిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ, పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర మినరల్ చైర్మన్ ఈరవత్రి అనిల్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నర్సింగ్



రావు, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, ఆర్మూర్ ఇంచేర్జ్ వినయ్ రెడ్డి, బాల్కొండ ఇంఛార్జి సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

### నేడు నిజామాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం

శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (కంటేశ్వర్ లహరి హోటల్ పక్కన) నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ముఖ్య నాయకులు అందరూ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, పిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర మినరల్ చైర్మన్ ఈ అనిల్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్ర విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నర్సింగ్ రావు, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, ఆర్మూర్ ఇంచర్జ్ వినయ్ రెడ్డి, బాల్కొండ ఇంఛార్జి సునీల్ రెడ్డి పాల్గొంటున్నారు.

# అలిసాగర్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ అర్బన్ కు ఇదొక వాటర్ సప్లైకి అలీసాగర్ ఫిల్టర్ బెడ్ ఒక గుండెకాయా అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే ధన్ పాల్ అలీసాగర్ ఫిల్టర్ బెడ్ తాగు నీటి సరఫరాను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అలీసాగర్ కు రెండు వాటర్ ఫిల్టర్ బెడ్ లు ఉన్నాయని,అలీసాగర్ రిజర్వాయర్ చెరువు కెపాసిటి 0.3 టిఎంసిలని అన్నారు. రెండు ఫిల్టర్ బెడ్‌లది 20ఎంఎల్ ఒకటి 15 ఎంఎల్ ది ఒకటని,ఈమొత్తం వాటర్ ఫిల్టర్ బెడ్ లను సందర్శించిన తర్వాత 50 శాతం మేర వాటర్ బెడ్లు రిపేర్ అవుతున్నాయని అన్నారు.ఎందుకంటే ఇవి చాలా పురాతనమైన(పాత) బాల్స్ ఉన్నాయని,చాలా కాలం క్రితం నాటివని,ఈవిషయమై ఈఈని అడగడం జరిగిందని అన్నారు.వేసవిలో ఫిల్టర్ బెడ్ ల బాల్స్ రిపేర్ చేసుకుంటే బాగుంటదని అడగడం జరిగిందని అయితే వాటి టెండర్ ప్రాసెస్ లేట్ అవుతుందని అధికారులు చెబుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు.నిజామాబాద్ అర్బన్ సిటీకి ఎక్కడ కూడా తాగు నీటి సరఫరాకు ఆటంకం కలుగకుండా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నిరంతరంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు.అలీసాగర్ మొత్తము ఫుల్ కెపాసిటి రెండు నెలలకు సరిపోయే నిజామాబాద్ సిటీకి వాటర్ సప్లై జరుగుతుంది అని,రెండు వాటర్ ఫిల్టర్ బెడ్ల నుండి నిజామాబాద్ లో ఉన్న వాటర్ ట్యాంక్ లకు వాటర్ సప్లై జరుగుతుందని ఆయన తెలిపారు.ఇంకొక వాటర్ ఫిల్టర్ బెడ్ మాసాని చెరువు నుండి ఆ చెరువు అప్పుడప్పుడు ఎండి పోతావుంటే అలీసాగర్ నీటి ద్వారానే ఆ చెరువును నింపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకొకటి నాలుగవది అతీ పురాత మైనది మంచిప్ప చెరువు అక్కడి నుండి కూడా ఒక వాటర్ ఫిల్టర్ బెడ్ ఉంది అని, అది చిన్న కెపాసిటిద ని,నీటి సరఫరా చేసేది ప్రధానమైనది అలీసాగర్ ఫిల్టర్ బెడ్ నుండే అని ఆయన తెలిపారు.ఏప్రిల్, మే నెలలకు సరిపోయే వాటర్ ఉందని, తర్వాత ఏదైనా కారణం వల్ల వర్షాలు గనుక లేట్ పడితే, మళ్ళీ నిజాంసాగర్ నుండి నీటిని అలీసాగర్ చెరువును నింపడానికి ప్లానింగ్ ఉందని చెపుతావున్నారని ఆయన పేర్కొన్నారు.ఏదేమైనా ఈ వేసవి కాలంలో నిజామాబాద్ నగర ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు అయన తెలిపారు.తనతో పాటు అనేక మంది కార్పొరేటర్లు ఉన్నారని, ప్రజలకు తాగు నీటి విషయంలో తాను కానీ కార్పొరేటర్లు కానీ ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలీసాగర్ నీటి శుద్దీకరణ ఫర్ఫెక్ట్ గా ఉండాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులను అదేహించారు.

# రామాయంపేట పట్టణంలో సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



టైమ్స్ ఆఫ్ వార్త - రామంపేట - మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం సిఎస్ఐ చర్చి ప్రేసిబిటర్ ఇన్చార్జి గురువులు సత్యానందం దైవ ప్రసంగం చేస్తూ మానవాళి పాపముల కోసమే యేసుప్రభువు రక్షించుటకు ఈ భూమిపైన అవతరించి తాను సిలువలో చనిపోయి తిరిగి మూడవ దినమున మృత్యుంజయుడుగా లేస్తానని ముందుగానే తన శిష్యులకు లేఖనాల ప్రకారం చెప్పేనని తెలిపారు.ఈ రోజు సిలువలో తన ప్రాణాలు పెట్టి రక్తాన్ని చిందించిన రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం క్రైస్తవులు 40 రోజుల పాటు ఉపవాసం ఉండి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని పేర్కొన్నారు.యేసు ప్రభువు మానవాళి పట్ల ప్రేమ, నిస్సయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమా దయ ఆకాశమంతటి సహనం, మానవాళి శాంతియుత సమాజం కోసం సన్మార్గ జీవితాన్ని మానవజాతికి అందించి మానవాళికి దైవ సందేశం ఇచ్చిన కరుణామయుడు యేసుప్రభువు అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చర్చి గురువులు సత్యానందం, సంఘ నాయకులు సాగర్, డేవిడ్, సాల్మన్ రాజ్, సంపత్ కుమార్, కట్ట ప్రసాద్, రమేష్, దీనెష్, జేమ్స్ సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సేవనిధి సభ్యుల సహాయం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో బిర్రు ఉప్పలయ్య అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలిసిన ఉప్పలయ్య కుమారుడు ప్రొఫెసర్ డాక్టర్ బిర్రు దేవేందర్ బాల్యమిత్రులు సేవా నిధి మిత్రబృందం (1988-89 టెన్త్ బ్యాచ్) సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దేవేందర్ తో పాటు, వారి కుటుంబ సభ్యులు నందనం సొసైటీ డైరెక్టర్ పద్మా కుమారస్వామి, డాక్టర్ రామన్న, బాబులను ఓదార్చి సానుభూతి తెలిపారు. సేవా నిధి ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ నిధి కార్యనిర్వహక కమిటీ సభ్యులు ఆరెల్లి శ్రీనివాస్, గోలి కొమురయ్య, బిర్రు యాకయ్య, మాజీ సర్పంచ్ ముత్యం సంపత్, బిర్రు పూలమ్మ, మాధవరెడ్డి, దేవేందర్, ఇంటర్ క్లాస్మేట్స్ శ్యాంసుందర్ రెడ్డి, రమణాచారి, పంతిని మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం అంబేద్కర్ గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చాడ మరియా సురేఖ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ఇల్లంద గ్రామంలోని పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో మార్చి 29, 1982న తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహానాయకుడు అని కొనియాడారు. నాడు పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన, ప్రజల వద్దకె పాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో సమనహక్కు, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీలకు వినూతన పథకాలు, రేషన్ కార్డులు, ఇళ్లస్థలాలు, విద్యుత్, పెన్షన్ లాంటి ఎన్నో ప్రజా పథకాలను ప్రవేశపెట్టి, ఢిల్లీ ప్రభుత్వాన్ని ఢీ కొట్టిన మహానేత అని అన్నారు. తెలుగుజాతి ఆరాధ్యదైవం, పేదల పెన్నిధి ఎన్టీఆర్ దేశం గర్వించేలా పాలన సాగించిన గొప్పనాయకుడు, తెలుగు ప్రజల ఇలవేల్పుగా ప్రజలచే పూజింపబడి, అన్నగారు అనిపించుకున్న ఏకైక వ్యక్తి, యుగపురుషుడన్నారు. ఎన్టీఆర్ సినిమా రంగంలో, ఇండస్ట్రీలో ప్రపంచ వ్యాప్తంగా కీర్తిని సంపాదించిన ఎదురులేని మహా నాయకుడన్నారు. ఆ మహనాయకుని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని, ఇంత గొప్ప చరిత్ర కలిగిన మహానాయకుడు ఎన్టీఆర్ కి భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని మరియా సురేఖ అన్నారు. ఈ కార్యక్రమంలో శాడ కరుణాకర్, మాజీ సర్పంచ్ బాలస్వామి, వర్ధన్నపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు రాములు, శృతి తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య ఇంటికి బిఆర్ఎస్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వరంగల్ బిఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత పార్టీని వీడితే మరో ముఖ్య నేత మరోసారి చేరేందుకు సిద్ధమయ్యా రు. అసెంబ్లీ టికెట్ దక్కపోవడంతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎంఎల్‌ఎ తాటికొండ రాజయ్య బిఆర్ఎస్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీకి చేసిన రాజీనామా ను ఉపసంహరించుకోబోతున్నట్లుగా సమాచా రం. ఇప్పటికే రాజయ్యతో బిఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమావేశమైనట్లు తెలిసింది. శనివారం రాజయ్య నేరు గా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో భేటీ కానున్న ట్లు సమాచారం. ఒకవేళ కడియం శ్రీహరి వరంగల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తే.. ఆయన మీద పోటీగా రాజయ్యను బరిలోకి దింపేందుకు బిఆర్ఎస్ చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అయితే పార్టీలో చేరికపై తన కార్యకర్తలతో చర్చించి చెబుతానని రాజయ్య బిఆర్ఎస్ నేతలకు చెప్పినట్లు సమాచారం. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతో బిఆర్ఎస్ పార్టీకి రాజయ్య రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. కానీ కాంగ్రెస్‌లో చేరలేదు. మరోవైపు ఆయన రాజీనామాను కూడా కెసిఆర్ ఆమోదించలేదు. మరోవైపు అనూహ్యంగా వరంగల్ ఎంపీ స్థానం నుంచి తప్పుకుంటున్నట్లు కడియం కావ్య ప్రకటించారు. తండ్రితో కలిసి ఆమె కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తిరిగి రాజయ్య పేరు తెరపైకి వచ్చింది.


# రాహుల్ సరికొత్త 'గ్యారంటీ'



హైదరాబాద్ :

కేంద్రంలో 'ప్రభుత్వం మారగానే' ప్రజాస్వామ్యం విధ్వంసకులపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర చర్య తీసుకుంటుందని పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శుక్రవారం వాగ్దానం చేశారు. ఇది తన 'గ్యారంటీ' అని ఆయన ప్రకటించారు. పార్టీ రూ. 1800 కోట్ల మేరకు ఆదాయపు పన్ను (ఐటి) నోటీస్ అందుకున్న అనంతరం రాహుల్ ఆ వాగ్దానం చేశారు. ఐటి నోటీస్‌ను 'పన్ను ఉగ్రవాదం'గా పార్టీ అభివర్ణించింది. ఐటి శాఖ తాజా పన్ను నోటీస్ 2017-18 నుంచి 2020-21 వరకు మదింపు సంవత్సాలకు సంబంధించినది. దానిలో జరిమానా, వడ్డీ కూడా చేరి ఉన్నాయి. 'ప్రభుత్వం మారినప్పుడు ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నవారిపై కచ్చితంగా చర్య ఉంటుంది. ఎవ్వరూ మళ్లీ ఇటువంటిది చేసేందుకు ధైర్యం చేయలేని రీతిలో చర్య ఉంటుంది. ఇది నా గ్యారంటీ' అని రాహుల్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. ఐటి అధికారులు రూ. 200 కోట్ల జరిమానా విధించి, పార్టీ నిధులను స్తంభింపచేసిన తరువాత కాంగ్రెస్ ఇప్పటికే నిధుల కొరత ఎదుర్కొంటున్నది. పార్టీకి హైకోర్టు నుంచి ఎటువంటి ఉపశమనమూ లభించలేదు. లోక్‌సభ ఎన్నికలకు సరిగ్గా కొన్ని వారాల ముందు కాంగ్రెస్ ఈ విషయమై సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. ఐటి వంటి కేంద్ర శాఖలు బిజెపి ప్రేరణతో పని చేస్తున్నాయని రాహుల్ ఆరోపించారు. కాగా, పన్ను డిమాండ్ల రద్దుకు గాను సుదీర్ఘ న్యాయ పోరాటానికి కాంగ్రెస్ సమాయత్తం అవుతోంది. బిజెపికి గత కొన్ని సంవత్సరాలలో వేలాది మంది నుంచి విరాళాలు అందాయని, వారి ఆదాయపు పన్నును కూడా లెక్కించవలసి ఉంటుందని కాంగ్రెస్ కోశాధికారి అజయ్ మాకెన్ అన్నారు. బిజెపి కూడా ఆదాయపు పన్ను చట్టాలను బాగా ఉల్లంఘించిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ విలేకరులతో చెప్పారు. బిజెపికి రూ. 4617.58 కోట్ల మేరకుపన్ను డిమాండ్ జారీ చేయాలని ఐటి శాఖకు రమేష్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు 24ఎ ఫారమ్ నింపవలసి ఉంటుందని, అందులో దాతల పేర్లు, చిరునామాలు వంటి మౌలికమైన, ముఖ్యమైన రెండు రకాల సమాచారం ఇవ్వవలసి ఉంటుందని అజయ్ మాకెన్ సూచించారు. ఎన్నికల కమిషన్‌కు బిజెపి ఇచ్చిన వివరాలను మేము విశ్లేషించాం. ఆ పార్టీ ప్రతి ఏడాది తప్పిదం చేస్తోంది' అని మాకెన్ అన్నారు.

# కడియం ఇంటికి కాంగ్రెస్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ లోని బంజారాహిల్స్‌లో ఉన్న మంత్రుల నివాసంలో శుక్రవారం ఉదయం కాంగ్రెస్ రాష్ట్ర వ్యహరాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్యలను కలిశారు. అనంతరం వారిని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆమె ఆహ్వానించారు. అందుకు కడియం కూడా సూచనాప్రాయంగా ఓకే చెప్పారు. అయితే, కాంగ్రెస్‌లో చేరాలంటే ఆయన రెండు షరతులు పెట్టినట్లుగా తెలుస్తోంది. వరంగల్ ఎంపి టికెట్ తనకు ఇవ్వాలని కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని కోరినట్లుగా సమాచారం. ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానని ఆ స్థానంలో తన కూతురుకి అవకాశం ఇవ్వాలని కోరగా అందుకు రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు, ఏఐసిసి కూడా ఓకే చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే నేడు కడియం శ్రీహరితో పాటు ఆయన కూతురు పార్టీలో చేరే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. అయితే వరంగల్ ఎంపి సీటును కడియం కూతురు ఇస్తారా లేక కడియం శ్రీహరికి ఇస్తారా అన్న విషయం తేలాల్సి ఉంది.

### పార్టీలో ఇంకా చేరలేదు


అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తాను ఇంకా చేరలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు తనను కాంగ్రెస్‌లోకి రావాలని తనను ఆహ్వానించారని ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని వారు కోరారన్నారు. శ్రేయోభిలాషులతో మాట్లాడి నిర్ణయం చెబుతానన్నారు. కాంగ్రెస్‌లో చేరే అంశంపై ఒకటి, రెండు రోజుల్లో కార్యకర్తలతో మాట్లాడి నిర్ణయం చెబుతానని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ అనేక కారణాల వల్ల బలహీనపడిందని కడియం తెలిపారు

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
30-03-2024
7

(మొదటి పేజీ తరువాయి)..

## మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు రిమాండ్



బంగారు షాపుల యజమాను ల ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడి వారి నుంచి డబ్బులు దండుకున్నారా అనే కోణంలో కూడా స్పెషల్ టీం అధికారులు రాధాకిషన్ రావుని ప్రశ్నించినట్టు తెలిసింది. మధ్యాహ్నం 3గంట లకు విచారణను పూర్తిచేసి అరెస్టు చేసిన రాధాకిషన్ రావును సాయంత్రం కొంపల్లిలోని న్యాయమూర్తి నివాసంలో పంజాగుట్ట పోలీసులు హాజరుపరిచారు. ఈ మేరకు రాధాకిషన్‌రావును 14 రోజుల పాటు రిమాండ్‌కు పంపుతూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో అరెస్టైన నిందితులపై కొత్తగా టెలిగ్రాఫ్ చట్టం కింద కేసులను నమోదు చేస్తున్నట్టు ఒక మెమోను కూడా దర్యాప్తు అధికారులు కోర్టుకు సమర్పిం చారు. కాగా మరోవైపు ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్న అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను మరింత లోతుగా విచారించి ఫోన్ ట్యాపింగ్‌లకు సంబంధించిన వివరాలను సేకరించడానికి దర్యాప్తు అధికారులు సిద్ధమయ్యారు. వీరిచ్చిన సమాచారం మేరకు మరికొందరు పోలీస్ అధికారులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించనున్నారు. ఇందులో ఒక డీసీపీ స్థాయి అధికారి కూడా ఉ న్నట్టు తెలిసింది.

## భానుడి ప్రతాపం ..

(మొదటి పేజీ తరువాయి)..




చేసి 1976-1983 వరకు హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించారు. అనంతరం ఎమ్మెస్ జనరల్ సర్జరీ, లాప్రోస్కోపిక్ శాస్త్ర చికిత్సలో అపార అనుభవం సంపాదించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గొప్ప పేరును సంపాదించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సమయాల్లో బిఆర్ఎస్ టికెట్ పై భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై ఓటమీ పాలయ్యారు. మునుగోడు బై ఎలక్షన్ సందర్భంగా 15 అక్టోబర్ 2022లో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో మెజార్టీ గౌడ సామాజిక వర్గాల ఓట్లు కలిగి ఉన్నాయి. తమ సామాజిక వర్గానికి చెందిన ఓట్లతోపాటు భారతీయ జనతా పార్టీ సంఘ్ పరివార్ ఓట్లు కూడా తోడైతే తాను అవలీలగా విజయం సాధిస్తా అన్న ధీమా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కనిపిస్తున్నది. ప్రస్తుతానికి కనిపిస్తున్న ఈ త్రిముక పోటీదారులతో పాటు ఎన్నికల నోటిఫికేషన్ నాటికి మరెందరో అభ్యర్థులు బరిలో దిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా జరగబోవు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలు రసవత్తరంగా సాగే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

## ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదా..?

(మొదటి పేజీ తరువాయి)..

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ గెలవబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్‌ను దెబ్బతీసే కుట్ర జరుగుతున్నదనీ, తనను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ ఏకమయ్యాయని ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు డీకే అరుణ ఏం చేశారని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టుకు ఆమె జాతీయ హోదా తీసురావచ్చు కదా? అని ప్రశ్నించారు. కానీ, పార్టీలో మాత్రం జాతీయ పదవి తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీ ఎన్నికల తర్వాత సంపత్‌కు కాంగ్రెస్‌లో మంచి పదవి వస్తుందని భరోసా ఇచ్చారు. వాల్మీకి, బోయలను ఆదుకునే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. గద్వాల్, అలంపూర్ ప్రాంతంలోని బోయల గురించి తనకు తెలుసని చెప్పారు. ఇప్పుడు వారందరూ ఒకవైపు రావాలని కోరారు. ఎవరు ఏ సమస్యతో వచ్చినా వాటి పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు.

## కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వం

(మొదటి పేజీ తరువాయి)..



సభ అయినా వేయిమంది సభ అయినా వచ్చి కొట్లాడతా. సైలెంట్‌గా పనిచేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం. నాయకులు పార్టీని వదిలేసినా, శ్రేణుల కోసం స్వయంగా పనిచేస్తా. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకునేందుకు సర్వశక్తులూ కేంద్రీకరిస్తా. ధాన్యం బోనస్ ఇవ్వకుంటే నిప్పు రగిలిద్దాం. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండేందుకు వచ్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల నుంచి కేసీఆర్ అభ్యర్థిగా భావించి పనిచేద్దాం' అని కేటీఆర్ పిలుపునిచ్చారు. తనకు ఆస్తి లేకున్నా నైతిక విలువలు ఉన్నాయని, పార్టీని వీడే ప్రసక్తే లేదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. తాము పార్టీని వీడుతున్నట్టు వస్తున్న పుకార్లు నమ్మొద్దని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కోరారు. దివంగత ఎన్టీఆర్, వైఎస్ వెంట వారి అంతిమశ్వాస వరకు తమ కుటుంబం ఉందని, కేసీఆర్ వెంట అదే తరహాలో ఉంటామని బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దేశానికే తెలంగాణ మోడల్

### జాతీయ నాయకత్వం కితాబు మనకు గర్వకారణం

### తుక్కుగూడ సభపై ఫోకస్

### ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి : కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశంలో రేవంత్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ఏప్రిల్ ఆరున రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభపై ఫోకస్ చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించేలా ఆ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఈ సభా వేదికపై ఐదు గ్యారంటీలను అగ్రనేతలు ప్రకటించబోతున్నారని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ (పీఈసీ)సమావేశంలో సీఎం మాట్లాడారు. పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరికి నామినేటెడ్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలోని మ్యానిఫెస్టో కమిటీకి సలహాలు ఇవ్వాలని నేతలకు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ ఛార్జిలను నియమించి ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఏఐసీసీ మేనిఫెస్టోలోని ఐదు న్యాయ గ్యారంటీల ప్రచారాన్ని విస్తృతంగా చేయాలన్నారు. కేంద్రంలో తెలంగాణకు సంబంధించిన పెండింగ్ పనులను మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. దేశంలో తెలంగాణ మోడల్ పాలన బాగుందని జాతీయ నాయకత్వం కితాబు ఇవ్వడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని మెజార్టీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి ప్రజల్లో మంచి స్పందన ఉందని నేతలకు వివరించారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, నామినేటెడ్ పోస్టుల్లో పదవులు పొందిన వారిని అభినందిస్తూ తీర్మానం చేశారు.

# విపక్షాలపై 'ఐ'టీ




**న్యూఢిల్లీ :** పన్ను మదింపు ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిన కొద్ది గంటలకే రూ. 1800 కోట్లకు పైబడిన పన్ను బకాలయు చెల్లించాలంటూ కాంగ్రెస్ పార్టీకి ఆదాయం పన్ను శాఖ(ఐటి) శుక్రవారం నోటీసులు జారీచేసింది. 2017-18, 2020%--%21 మదింపు సంవత్సరాలకు సంబంధించి జారీ చేసిన ఈ నోటీసులలో జరిమానా, వడ్డీ కూడా కలి పి ఉన్నాయి. ఐటి శాఖ నుంచి రూ. 1823.08 కోట్ల బకాయిలకు సంబంధించిన నోటీసులు అందాయని కాంగ్రెస్ ధ్రువీకరించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాన్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు బిజెపి పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. కాంగ్రెస్ పార్టీ కోశాధికారి అజయ్ మకన్ శుక్రవారం పార్టీ ప్రధా న కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్‌తో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ఐటి చట్టాల ఉ ల్లంఘనకు పాల్పడిందని ఆరోపించారు. అటువంటి తీవ్రమైన ఉ ల్లంఘనలకు పాల్పడిన బిజెపి నుంచి రూ. 4,600 కోట్ల కు పైగా పన్ను వసూళ్లను ఐటి శాఖ చేయాల్సి ఉం టుందని తెలిపారు. ఎన్నికల బాండ్ల కుంభకోణం ద్వారా బిజెపి రూ. 8,200 కోట్లను వసూలు చేసిందని, ఇందుకోసం ప్రీపెయిడ్, పోస్టు పెయి డ్, పోస్టు రెయిడ్ ముడుపులు, సూట్ కేసు కంపెనీల మార్గాన్ని బిజెపి ఎంచుకుందని జైరాం రమేష్ ఆరోపించారు. మరోపక్క బిజెపి పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతోందనిఆయన ఆరోపించారు.కాంగ్రెస్‌ను ఆర్థికంగా కూల్చివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, కాని తాము భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ సాగిస్తున్న ప్రచారం కొనసాగుతుందని, తమ పార్టీ గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకు వెళతామని ఆయన తెలిపారు. ఈ నోటీసులకు తాము బెదిరేది లేదని, తాము మరింత ఉ ధృతంగా ఈ ఎన్నికల్లో పోరాడతామని జైరాం రమేష్ స్పష్టం చేశారు. ఐటి శాఖను బిజెపి అనుబంధ సంస్థగా మకన్ అభివర్ణించారు. కాంగ్రెస్‌తోపాటు ఇతర భావసారూప్య పార్టీలను లక్షంగా చేసుకుని ఐటి శాఖ వేధింపులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. నిరాధార కారణాలపై పాత రిటర్న్‌ను పునఃప్రారంభించిన ఐటి శాఖ కాంగ్రెస్‌పై కుట్రపూరితంగా దుష్ప్రచారాన్ని చేపట్టిందని ఆయన ఆరోపించారు. ఐటి శాఖ జారీచేసిన నోటీసులపై త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మకన్ తెలిపారు. బిజెపికి చెందిన రూ. 40 కోట్ల మేరకు లెక్కల్లో చూపని దబ్బుపై ఐటి శాఖ నుంచి చర్యను కోరుతూ తాము కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో లభ్యమవుతున్న వివరాల ప్రకారం 2017-18 సంవత్సరంలో బిజెపికి 1,297 మంది రూ. 42 కోట్లు విరాళంగా ఇచ్చారని, అయితే వారి పేర్లు, చిరునామాలు కనపడడం లేదని మకన్ తెలిపారు. రూ. 14 లక్షల నగదు డిపాజిట్‌పై కాంగ్రెస్ పార్టీ బ్యాంకు కాతాలను ఐటి శాఖ స్తంభింపచేసిందని, కాని బిజెపి పాల్పడిన 42 కోట్ల ఉల్లంఘన ఐటి శాఖకు కనిపించలేదని ఆయన విమర్శించారు. ఐటి నిబంధనల ఉల్లంఘనకు బిజెపి పాల్పడిందని, ఆ పార్టీకి రూ. 4,600 కోట్ల జరిమానా విధించాల్సిందేనని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వర్తించిన నిబంధనలు బిజెపికి కూడా వర్తిస్తాయని, ఇవే నిబంధనలపై బిజెపికి కూడా ఐటి శాఖ నోటీసులు జారీచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా..నాలుగేళ్ల కాలానికి పన్ను మదింపు ప్రక్రియను ఐటి శాఖ తిరిగి చేపట్టడాన్ని సవాలు చేస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు గురువారం తోసిపుచ్చింది. ఈ విషయంలో జోక్యం చేసుకోరాన్న తమ ఇదివరకటి నిర్ణయం మేరకు పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు జస్టిస్ యశ్వంత్ వర్మ, జస్టిస్ పురుషేంద్ర కుమార్ కౌరవ్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది.

### సిపిఐకి ఐటి నోటీసులు

కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీచేసిన రోజే ప్రతిపక్ష ఇండియా కూటమిలో మరో భాగస్వామ్య పక్షమైన సిపిఐకి కూడా ఆదాయం పన్ను శాఖ(ఐటి) శుక్రవారం నోటీసులు జారీచేసింది. గత కొన్ని సంవత్సరాలుగా ఐటి రిటర్న్‌లు దాఖలు చేస్తున్న సమయంలో పాత పాన్ కార్డునే ఉపయోగిస్తున్నందుకు రూ. 11 కోట్ల బకాయిలు చెల్లించాలంటూ సిపిఐకి ఐఇటి శాఖ నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.

## ఓటర్లు..
## జర సోచాయించండ్రీ

ఎన్నికలు నగారా మ్రోగింది
రాజకీయ క్రీడ మరలా మొదలైంది..!
పకృతిని పది కాలాపాటు కాపాడే
నిస్వార్థమైన నేతను ఎన్నుకొనే
సమయం ఆసన్నమైంది..!

క్షణానికో ముఖం మార్చగల
స్వార్థ నేతలు సభలు సమావేశాల్లో
తెగ సందడి చేసే సమయం ఆసన్నమైంది..!

నేతలు ఇంటి ముంగిట సాగిలబడి
పొర్లు దండాలు పెడతూ
అన్నిటికీ మేము ఉన్నామంటూ
హామీల వర్షంలో తడిసి ముద్ద చేసే
సమయం ఆసన్నమైంది..!



ఐదు సంవత్సరాలకో సారి
తొంగి చూస్తు
వచ్చే స్వార్థ రాజకీయ
నాయక మాటల మాంత్రికులు
వచ్చే సమయం ఆసన్నమైంది..!

పకృతిని పది కాలాలపాటు కాపాడే
నిస్వార్థమైన నేతను
ఎన్నుకొనే సమయం
ఆసన్నమైంది ఓటర్లారా..!

మందుకి, డబ్బుకి దాసోహం కాకుండా
భావి తరాల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ...
మనం వేసే ఓటు ప్రపంచ పుటాలపై
పునాదులు అవ్వాలి ఓటరులారా..!

**మంజుల పత్తిపాటి(కవయిత్రి)**
**చరవాణి 9347042218**

# ఒకే విడతలో 2లక్షల రుణమాఫీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక తొలిసారిగా రైతుబంధు పథకం కింద 2023-24 యాసంగి సంబంధించి శుక్రవారం వరకు 64,75,819 మంది రైతులకు రైతు బంధు నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇప్పటికే 92.68 శాతం మం ది రైతులకు రైతుబంధు నిధులు జమ చేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సంవత్సరం రైతుబంధు నిధులు 3 నెలల కంటే తక్కువ రోజులలోనే జమ చేయ డం జరగలేదన్నారు. రైతుబంధు ఆరంభము నుండి చూ సినట్లయితే 2018-19 వానాకాలంలో 4 నెలల 5 రోజు లు, యాసంగిలో లో 5 నెలల 11 రోజులు, 2019-20 వానాకాలంలో 4 నెలల 10 రోజులు, యాసంగిలో 1 నెల 19 రోజులు 2020-21 వానాకాలంలో 5 నెలల 16 రోజులు, యాసంగిలో 2 నెలల 24 రోజులు,2022-23 వానాకాలం లో 2 నెలల 8 రోజులు, యాసంగిలో 4 నెలల 28 రోజులు, 2023 -24 వానాకాలం లో 3 నెలల 20 రోజులు పట్టిందని వివరించారు.ఎన్నికల మేనిఫేస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఒకే విడతలో రూ. 2 లక్షల రుణమాఫీకి ప్రభు త్వం అనాలోచిత చర్యలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారినప్పటికి రైతుల శ్రేయస్సుకు ఈ రాష్ట్రప్రభుత్వం మొట్టమొదటి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర వ్యవసాయ పురోగతికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని వెల్లడించారు.అధికారంలో ఉ న్నపుడు ఏనాడు పంట పొలాలని సందర్శించని బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతులపై ప్రేమ కురిపిస్తూ ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు.

గత ప్రభుత్వము పంటలబీమా పథకం అమలు చేసినట్లైతే ఇప్పుడు ప్రతికూల వా తావరణ పరిస్థితులు , గత ప్రభుత్వం అనాలోచిత చర్యల ఫలితంగా ఖాళీ అయిన రిజర్వాయర్ల వల్ల సాగునీరు అం దక అక్కడక్కడ కాల్వ చివర ఆయకట్టులో పంటలు ఎండి పాయినప్పటికీ రైతులను ఆదుకొనే అవకాశం ఉండేదన్నారు.2020, 2021, 2023 సంవత్సరంలో భారీ, అతి భారీ వర్షాల వలన తెలంగాణ రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కానీ 2023, -2024 సంవత్సరంలో వర్షపాత లోటు ఏర్పడిందని, ఫలితంగా సాగు నీటి రిజర్వాయర్లలో, చెరువులో నిరు తగ్గుతున్నదన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు బావులు ఎండిపోతున్నాయని, దీంతో సాగు నిరు అందక కొన్ని జిల్లలలో పంటలు ఎండిపాయిన సందర్భాలు కనిపిస్తున్నాయని వివరించారు.గత ప్రభుత్వనికి భిన్నంగా ప్రస్తుత ప్రభు త్వం వడగండ్ల వర్షాలకు నష్టపాయిన రైతుల వివరాల ను సేకరించే భాద్యత వ్యవసాయ శాఖాకు వేగంగా అప్పగించామని వెల్లడించారు. నష్టపపాయిన రైతులకు ఎకరానికి 10వేల రూపాయల నష్ట పరిహారం అందిస్తామని కూడా ప్రకటించామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పు డు డిజైన్లతో, అవినీతితో నిర్మాణమైన కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడం లాంటి ఘటనల వల్ల, అవకాశం ఉన్న కొద్ది పాటి నీళ్ళను కూడా గేట్లు లేపి క్రిందకి వదిలేయాల్సి రావడం, కొత్తగ నీళ్ళను ఇప్పుడే లిఫ్ట్ చేయలేని పరిస్థితులు ఏర్పడడం కూడా తెలంగాణా యాసంగి రైతులకు శాపంగా మారిందని వెల్లడించారు. అన్ని పరిస్థితులు బాగుండి, ఒక వేళ కొద్దిగా నీళ్ళను లిఫ్ట్ చేసిన, ఆ నీళ్ళు ఇప్పుడున్న క రువు పరిస్తుతులను మార్చుడానికి ఏ మాత్రం పనికి వొచ్చేవి కావన్నది వాస్తవమన్నారు. వాటిని తప్పకుండ ప్రజల తాగు నీటి అవసరాల కోసమే జాగ్రత్త చేసుకోవాల్సి ఉందని తెలిపారు.

నీటి పారుదల రంగంలో, వర్షాభావ పరిస్థితులు కరువు కాటకాల ఏర్పడినపుడు, పంట లు ఎండిపోయి భారీ వర్షాలకు నష్టపాయినా రైతులు ఇ బ్బందులు ఎదుర్కున్నప్పుడు తమ పరిపాలనా కాలంలో తాము వ్యవరించిన తిరు అంత మర్చిపోయి, ప్రస్తుతం ప్రతిపక్ష నేతలుగా రైతుల పక్షాన మాట్లాడ్తున్నట్లుగా ఫోజు పెడుతున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై రాజకీయ విమర్శలు చేయడానికి తప్ప ప్రాజెక్టులు గేట్లు తెరిచి నీళ్ళు వధలాలనే డిమాండ్ లో వాళ్ళ నిజాయితి కనపడడం లేదన్నారు. వారి తప్పులని కప్పు పుచుకోవడానికి నిస్సిగ్గుగా గత ప్రభుత్వ నేతలు చేస్తున్న కపట నాటకాల్ని రైతులందరూ గమనిస్తునే ఉ న్నారన్నారు. గత ప్రభుత్వములో 2014 రుణమాఫీ లో ప్రకటించిన లక్ష రూపాయలును నాలుగు సంవత్సరాలు నాలుగు విడతలగా చెల్లించి రైతులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా చేసారన్నారు. 2018 రుణమాఫీని ఎన్నికలు వచ్చినప్పుడల్ల రైతులను మభ్యపెడుతూ 25,000- వరకు అని 50,000 వరకు అని, అదీ ఎన్నికలు జరిగే నియోజికవర్గాలకు ఆ జిల్లాల రైతులకు విడుదల చేయ డం, చివరికి సార్వత్రిక ఎన్నికల ముందు ఔటర్ రింగ్ రోడ్ కుదవ పెట్టి కేవలం సగం మంది రైతులకు మాత్రేమే రుణమాఫీ అమలు చేశారని అన్నారు.

ఇప్పుడు ఈ ప్రభు త్వం వచ్చాక రైతులకు అన్యాయం జరిగింది అని పెడబొబ్బలు పెడుతూ మొసలి కన్నిరూ కారుస్తూ ఇ ప్పుడు నేలకొన్న దుర్భిక్ష పరిస్థుతలను కూడ రాజకీయం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒకే సారి 2 లక్షల రుణమాఫీని అమలు చేయడానికి రిజర్వ్ బ్యాంకు, సం బంధిత బ్యాంకులతో కలిసి విధి విధానాల రూపకల్పనకు కసరత్తు జరుపుతున్నదని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పండిన ప్రతి పంటకు గిట్టు బాటు ధర కల్పిస్తూ ముందు కు సాగుతున్నదన్నారు. అదేవిదంగా ముమ్ముందు ఏ ఒక్క రైతు ప్రకృతి వైపరిత్యాల వల్ల కానీ వర్షాభావ పరిస్తుతలకు గాని నష్ట పోకూడదని, రైతులు కట్టే ప్రీమియం కూడా ప్రభుత్వమే కట్టడానికి సిద్దపడి, వచ్చే వానాకాలం నుండి పంట భీమ అమలు చేస్తున్న విషయం ద్వార ఈ ప్రభుత్వ చితశుద్దిని గమనించవచ్చన్నారు.